# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 221 | బుధవారం 01-01-2025 | పేజీలు : 8 | వెల-6


## కొత్త ఏడాదిలో ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు వస్తేనే పురోగతి: కేసీఆర్

**ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్న కేసీఆర్**
**2025లో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించిన కేసీఆర్**
**మంచి, చెడులను, కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని వ్యాఖ్య**




కొత్త ఏడాదిలో ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు సాధించడం ద్వారానే పురోగతి సాధ్యమవుతుందని, ఆ దిశగా ప్రభుత్వాలు క ృషి చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. 2025 కొత్త ఏడాది సందరరేగా ఆయన తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు చెబుతూ ప్రకటనను విడుదల చేశారు.

అదే సమయంలో పురోగతి దిశగా ప్రభుత్వాలు క ృషి చేయాలని సూచించారు. 2025 సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. కాలప్రవాహంలో వచ్చే మంచి చెడులను, కష్ట సుఖాలను సమానంగా స్వీకరించే స్థితప్రజ్ఞతను అలవర్చుకుంటూ ఆశావహ ద ృక్పథంతో జీవితాలను చక్కదిద్దుకోవాలన్నారు.




# మద్యం దుకాణదారులకు శుభావార్త చెప్పిన సర్కార్

**ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**
**రిటైల్ షాపుల మార్జిన్ 10.5 శాతం నుంచి 14 శాతానికి పెంచుతూ నిర?యం**
**గీత కులాలకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపుపై నిర?యం**

మద్యం దుకాణదారులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మద్యం రిటైల్ షాపులకు ఇచ్చే మార్జిన్ ను పెంచుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నిర?యం తీసుకున్నారు. ఇప్పటి వరకు మద్యం షాపులకు 10.5 శాతం మార్జిన్ ఇస్తున్నారు. దీని వల్ల తాము నష్టపోతున్నామని, మార్జిన్ పెంచాలని యజమానులు కోరుతున్నారు. ఈ విషయంలో వాస్తవ పరిస్థితులను పరిశీలించిన ప్రభుత్వం మార్జిన్ ను తెలంగాణలో ఇచ్చినట్లు ఇక్కడ కూడా 14 శాతం ఇచ్చేందుకు నిర?యం తీసుకుంది.

ఇవాళ చంద్రబాబు ఎక్సైజ్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా పలు నిర?యాలు తీసుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చేందుకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నిర?యం తీసుకున్నారు. మద్యం షాపుల్లో గీత కులాలకు 10 శాతం షాపులు కేటాయించాలని, ఇందుకు సంబంధించి వారం రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 3,396 మద్యం షాపులు ఉండగా ఇందులో 10 శాతం అంటే 340 షాపులు గీత కులాలకు ఇవ్వనున్నారు. గౌడ, శెట్టి బలిజ, ఈడిగ, గామల్ల, కలాలీ, శ్రీసాయన, శెగిడి, గౌండ్ల, యాత, సోంది వంటి కులాలకు 10 శాతం రిజర్వేషన్ కింద షాపులు కేటాయిస్తారు. షాపులను అక్కడ ఉన్న ఆయా కులాల సంఖ్య ఆధారంగా వారికి కేటాయిస్తారు.

ఒక్కొక్కరు ఎన్ని షాపుల కోసం అయినా ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఒక వ్యక్తికి ఒకటే షాపు కేటాయిస్తారు. ఈ షాపుల కాలపరిమితి 2026 సెప్టెంబర్ 30 వరకు ఉంటుంది. దీనిపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన అధికారులు... ఆ వివరాలను సీఎం ముందు ఉంచారు. అన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి నోటిఫికేష్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మరోవైపు రూ. 99కి మద్యం అందుబాటులోకి తేవడంపైనా చర్చించారు. ప్రతి సంవత్సరం మద్యం అమ్మకాలు పెరుగుతాయని... అయితే తక్కువ రేట్లకే మద్యం అమ్మకం వల్ల ప్రభుత్వానికి ఆశించిన స్థాయి ఆదాయం లభించడం లేదని అధికారులు తెలిపారు. అయినా సరే తక్కువ రేటుకే మద్యం అన్ని చోట్లా అందుబాటులో ఉండేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు.

అదే సమయంలో రాష్ట్రంలో బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా ఉండాలని సీఎం సూచించారు. మద్యం తయారీ, సరఫరా, సేల్స్ ను టెక్నాలజీ సాయంతో పర్యవేక్షించి... నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన సమీక్షకు మంత్రి కొల్లు రవీంద్ర, ఆబ్కారీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాలపై

**కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా**
**ఇటీవల వినీత్ బ్రిజ్ లాల్ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు**
**సిట్ లోని నలుగురు డీఎస్పీలపై అభ్యంతరాలు**
**నలుగురిని తొలగించిన ఏపీ ప్రభుత్వం**
**కొత్త సిట్ లో పౌరసరఫరాల శాఖ అధికారులకు చోటు**



# ఏర్పాటు చేసిన సిట్‌లో మార్పులు చేసిన ప్రభుత్వం

కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం విదేశాలకు తరలిపోతుండడంపై ఏపీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. సీఐడీ ఐజీ వినీత్ బ్రిజ్ లాల్ నేత ృత్వంలో... సీఐడీ ఎస్పీ ఉమామహేశ్వరరావు, డీఎస్పీలు బాలసుందరరావు, అశోక్ వర్ధన్, రత్తయ్య, గోవిందరావులతో ఈ సిట్ ను ఏర్పాటు చేశారు.

అయితే, ఈ సిట్ లోని నలుగురు డీఎస్పీల నియామకం పట్ల తీవ్ర విమర్శలు వచ్చాయి. వారిపై అభ్యంతరాల నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం తాజాగా ఈ సిట్ లో మార్పులు చేస్తూ కొత్త సిట్ ను ప్రకటించింది.

వినీత్ బ్రిజ్ లాల్ నేత ృత్వంలోనే ఈ కొత్త సిట్ పనిచేస్తుంది. ఇందులో సీఐడీ ఎస్పీ ఉమామహేశ్వరరావు, బీసీ సంక్షేమశాఖ కాకినాడ ఈడీ శ్రీనివాసరావు, మహిళా శిశు సంక్షేమశాఖ కర్నూలు ఆర్జేడీ రోహిణి, విజయనగరం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మధుసూదన్ రావు, కోనసీమ జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ బాలసరసర్వతి సభ్యులుగా ఉంటారు. ఈ మేరకు సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

తాజా సిట్ లో ఇద్దరు ఐపీఎస్ అధికారులు, ఇద్దరు డిప్యూటీ కలెక్టర్ హోదా అధికారులు ఉన్నారు. కొత్త సిట్ లో పౌరసరఫరాల శాఖ అధికారులకు కూడా స్థానం కల్పించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కాకినాడలో నమోదైన 13 ఎఫ్ఐఆర్ లపై సిట్ దర్యాప్తు జరపనుంది.

## కోటప్పకొండను సందర్శించిన సీఎం చంద్రబాబు

**ఇవాళ ఏపీలో పెన్షన్ల పంపిణీ**
**పల్నాడు జిల్లా యల్లమందలో పెన్షన్లు పంపిణీ చేసిన చంద్రబాబు**
**అనంతరం కోటప్పకొండ చేరుకున్న వైనం**
**త్రికూటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు**




ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ పల్నాడు జిల్లా యల్లమంద గ్రామంలో పెన్షన్ల పంపిణీ అనంతరం... ప్రముఖ పుణ్యక్షేత్రం కోటప్పకొండను సందర్శించారు. ఇక్కడి త్రికూటేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రికి ఆలయం వద్ద రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, ఆలయ అర్చకులు పూర? కుంభ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట ఐఏఎస్ అధికారిణి, ఏపీ టూరిజం అభివ ృద్ధి శాఖ వైస్ చైర్మన్-ఎండీ ఆమ్రపాలి కూడా ఉన్నారు. చంద్రబాబుతో పాటు కోటప్పకొండ ఆలయానికి వచ్చినవారిలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీక ృష?దేవరాయలు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, టీడీపీ ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.


## పెన్షన్ల పంపిణీలో వసూళ్లకు పాల్పడిన మహిళా పోలీసుపై వేటు

**ఏపీలో నేడు సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం**
**వైఎస్సార్ జిల్లాలో ఓ మహిళా పోలీసు వసూళ్ల దందా**
**కలెక్టర్ ఆదేశాలతో సస్పెండ్ చేసిన మున్సిపల్ కమిషనర్**

ఏపీలో ఇవాళ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం విస్త ృతస్థాయిలో జరుగుతోంది. కాగా, వైఎస్సార్ జిల్లాలో పెన్షన్ల పంపిణీలో వసూళ్లకు పాల్పడిన ఓ మహిళా పోలీసుపై సస్పెన్షన్ వేటు పడింది. జమ్మలమడుగులో పింఛన్ల పంపిణీ సందరరేగా మహిళా పోలీసు భారతి వసూళ్లకు పాల్పడినట్టు వెల్లడైంది. భారతి జమ్మలమడుగులో వార్డు సచివాలయ మహిళా పోలీసుగా పనిచేస్తోంది. ఈ ఉదయం పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఆమె పలువురి నుంచి డబ్బులు తీసుకోవడం అధికారుల ద ృష్టికి వెళ్లింది. వసూళ్ల నేపథ్యంలో, కలెక్టర్ ఆదేశాలతో మున్సిపల్ కమిషనర్ ఆమెను సస్పెండ్ చేశారు.



# నాగమ్మ... తొలి నాయకురాలు



మంత్రాలయం ప్రతినిధి. డిసెంబర్ 31 .పల్లె వెలుగు మహిళ గడప దాటని కాలం. పాక్షికంగా సహగమనం పాటిస్తున్న రోజులు. అలాంటి సందరరేలో ఒక మహిళ ధిక్కారస్వరం మహిళా లోకానికి మేలుకొలుపు వంటిదే. ఆమె పురుషాధిక్య సమాజం మీద ఎగసిపడిన తిరుగుబాటు కేతనం. ఆమె 'నాయకురాలు నాగమ్మ', పల్నాటి వీరవనిత నాగమ్మ. పల్నాడు మోమున విరిసిన పొద్దుతిరుగుడు పువ్వు. ఒక్క పలనాటి చరిత్రలోనే కాకుండా, దేశ చరిత్రలోనే విశిష్టమైన మహిళా మణి.

నాగమ్మ చరిత్రలో కనిపించే తొలి దేశీయ మహిళా మంత్రి. 12వ శతాబ్దంలో పల్నాడు రాజ్యానికి మహామంత్రి ఆమె. సుపరిపాలన అందించినట్టు ఖ్యాతి గన్న వనిత. ప్రజానేత. ఆమెతోనే మహిళల రాజకీయ ప్రస్థానం ప్రారంభమైనట్టు

చరిత్ర చెబుతోంది. ఆమెను కొన్ని సృజనాత్మక రచనలలో ప్రతినాయకురాలుగా కవులూ నాటకకర్తలూ చిత్రించి ఉండవచ్చు. కానీ చరిత్రలో ఆమె ఆధిక్యానికి గొప్ప నిదర్శనం ఆమెకు మాత్రమే పరిమితమైన 'నాయకురాలు' బిరుదు. రాణీ రుద్రమ్మ, ఝాన్సీలక్ష్మీ బాయిల కంటె ముందే పాలన చేపట్టింది. ప్రజారంజకమైన పాలనతో చరిత్రకారుల ప్రశంసలు అందుకున్న దక్షురాలు నాగమ్మ. అత్యంత ఆదర్శనీయమైన విదేశ సంబంధాలకు ఉన్నతమైన మార్గాలను అన్వేషించిన మైత్రీ పరిమళం ఆమె. తమ మధ్య ఉన్న విభేదాలను విస్మరించి పల్నాటి యుద్ధంలో ఆమెకు పొరుగు రాజ్యాల వారు సాయం అందించడం విశేషం. ఇది ఆమె రాజకీయ చతురతకు నిదర్శనం. ఆమె ఖడ్గధారి అయిన యోద్ధ. ఒక అపురూప విదుషీమణి. ఆ రోజుల్లోనే సంస్కృతం, కన్నడ, తమిళ, మలయాళ భాషలను అభ్యసించింది. సంగీతం కూడా నేర్చుకుంది.

బ్రహ్మనాయుడికి దీటుగా నిలబడి తన శక్తి సామర్థ్యాలను నిరూపించుకున్న యుక్తురాలైన రాజకీయవేత్త నాగమ్మ.

బ్రహ్మనాయుడి వ్యూహాలను ఛేదిస్తూ తన ప్రభువు నలగామరాజునూ, రాజ్యాన్నీ కాపాడింది ఆమె. రాజ్యం ముక్కలు కాకుండా అడ్డుకుంది. పల్నాటి చరిత్ర తొలి వీరగాథ. అందులో కీలక పాత్ర నాగమ్మదే. పల్నాడులో ఒకవైపు నాగమ్మ, మరోవైపు



బ్రహ్మనాయుడు నాయకులుగా ఉండి జరిపించిన యుద్ధం పల్నాటియుద్ధం. గుంటూరు జిల్లాలోని రణస్థలి కారంపూడి.

ఈ ఘట్టాన్ని ఇప్పటికీ ఈ ప్రాంత ప్రజలు విస్మరించలేదు. తెలుగు ప్రాంతంలో అనేక యుద్ధాలు జరిగాయి. కానీ అందులో పల్నాటి యుద్ధంలో వలె ఇప్పటికీ స్మరించుకుంటున్న యుద్ధాలు కనిపించవు. కార్తీక అమావాస్య రోజున ప్రారంభమైనయుద్ధం ఐదు రోజులు జరిగింది. ఆ యుద్ధంలో మరణించిన బ్రహ్మనాయుడి వర్గం వారి ఆయుధాలను కారంపూడిలో ఇప్పటికీ ఏటా పూజిస్తారు. ఈ ఉత్సవం పేరు 'కొణతముల'. అక్కడ నుంచి సరిగ్గా ఐదు తెలుగు తిథుల తరువాత వచ్చే మార్గశిర

ఏకాదశి నుంచి బహుళ పాడ్యమి వరకు నాగమ్మ, ఆమె పక్షాన పోరాడిన వారి స్మృత్యర్థం గురజాలలో ఉత్సవాలు జరుగుతాయి. పౌర?మికి జరిగే సిడిమాను ఊరేగింపు ఇందులో ముఖ్యమైనది. కారెంపూడిలో వీర విద్యావంతులు పల్నాటి వీర చరిత్రను గానం చేస్తారు. గురజాలలో పిచ్చిగుంటల వారు ఆ కథలు చెబుతారు. అక్కడా ఇక్కడా ఐదురోజులు ఈ కథాగానం జరుగుతుంది. కానీ ఇటీవల పిచ్చిగుంటల వారి కథాగానం నిలిచిపోయింది.




# పత్తి రైతుకు 'మద్దతు' లభించేదెప్పుడు?

మన దేశం పత్తి సాగులో ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉంది. ఇక దేశంలో మహారాష్ట్ర, గుజరాత్ తర్వాత తెలంగాణ రాష్ట్రం మూడో స్థానంలో ఉంది. ఆసియాలోనే డిమాండ్ ఉన్న తెలంగాణ పత్తి గురించి అందరూ చెప్పుకుంటున్నా, దాన్ని సాగు చేస్తున్న రైతుకు మాత్రం సాయం దక్కడం లేదు. పత్తి సాగు చేస్తున్న రైతులకు ఏటా మద్దతు ధర ప్రకటించడం వరకే ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయి. అది కూడా కంటితుడుపు చర్యగానే. ఏటా ఎరువులు, పురుగు మందుల ఖర్చు విపరీతంగా పెరిగిపోతోంది. దీనికితోడు స్థానికంగా ఉన్న భూమి, వాతావరణ పరిస్థితులు పత్తి పంట సాగులో ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి. ఇక్కడ ప్రధానంగా చెప్పుకోవాల్సిన విషయమేంటంటే 60శాతం మంది కౌలు రైతులే. దీంతో పత్తిపంట సాగు చేసేందుకు వీరు కౌలు రూపంలో అదనంగా చెల్లించాల్సిన పరిస్థితి. మరోవైపు యాంత్రీకరణ వల్ల పనిముట్ల ధరలు, కూలీల రేట్లు అమాంతం పెరిగి రైతుకు పెట్టుబడి పెరుగుతోంది. దీనికితోడు బ్యాంకులు ఇచ్చే అప్పు సరిపోక, వడ్డీకి తెచ్చి పంట సాగు చేస్తే చివరకు పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలతో పంట నేలపాలవుతోంది. పత్తి ఏరేందుకు కూలీలను పిలిస్తే వారికి కిలోకు పది నుంచి పదిహేను రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. పంటను పొలంలో వదిలేయలేక ఇంటికి తెచ్చి అమ్ముకుందామంటే మార్కెట్లో తేమ, గూడు, రంగు మారిందని సీసీఐ కొనుగోలుకు ఆదిలోనే నిరాకరిస్తోంది.

దీంతో రైతుల కష్టం పరోక్షంగా దళారుల పాలవుతోంది. తేమ 8 నుంచి 12 శాతం లోపు ఉంటేనే కొంటామని చెప్పడం, మద్దతు ధర రూ.7,525గా నిర?యించడంతో రైతులు వర్షానికి తడిసిన పత్తిని సీసీఐకి అమ్మలేక, ఇంటికి తీసుకెళ్లలేక చివరకు వ్యాపారులు నిర?యించిన ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఫలితంగా ఈ ఏడాది పత్తి రైతులకు మార్కెట్లో వ్యాపారులు ఇచ్చిన ధర అక్షరాలా.. 6700 నుంచి 6900 మాత్రమే. ఇక చివరలో సీసీఐ కొనుగోలు చేసినా, తేమ తక్కువైనా మద్దతు ధర మాత్రమే లభించింది.

ఈ ఏడాది రాష్ట్రంలో నల్గొండ, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, వరంగల్, ఖమ్మంతో పాటు ఇతర జిల్లాల్లో అధికంగా పత్తిపంట సాగు చేశారు. మిగతా జిల్లాల్లో కాస్త తక్కువగానే పత్తిపంట సాగైందని వ్యవసాయ శాఖ చెబుతున్నది. మరి రాష్ట్రంలో సాగవుతున్న పత్తి పంటకు ఎకరానికి అవుతున్న ఖర్చెంత.. లభిస్తున్న ధర ఎంత.. రైతుకు ఎంత దక్కుతున్నదో తెలిస్తే.. అసలు వ్యవసాయం చేసే రైతుల పరిస్థితి ఇంత దయనీయంగా ఉంటుందా అనిపిస్తుంది.

పత్తి రైతుకు ఎకరానికి 65వేల నుంచి 75వేల వరకు ఖర్చవుతుంది. దళారుల వద్ద అప్పు తెస్తే నూటికి 25శాతం వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. అంటే 20వేల వరకు వడ్డీ చెల్లించాల్సిందే. అంటే ఎకరానికి మొత్తం 95వేల వరకు ఖర్చవుతుంది. ఎకరానికి చెలక అయితే 8 క్వింటాళ్లు, నల్లరేగడి అయితే 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటాలు పత్తిని మార్కెట్లో సీసీఐ ద్వారా విక్రయిస్తే ధర 7,525 రూపాయలు అనుకుంటే సుమారు 12 క్వింటాళ్ల పత్తి అమ్మితే 90,300 రూపాయలు వస్తాయి. మిగతాది రైతు జేబులో నుంచే అప్పు చెల్లించాలి. ఇక దిగుబడి తగ్గితే అప్పుల్లో కూరుకుపోవడమే. అదే తేమ అధికంగా ఉందని సీసీఐ నిరాకరించిన పత్తిని ప్రయివేటు వ్యాపారులకు అమ్మితే ధర 6,950గా నిర?యించినా, తేమ పేరుతో వారు 6,700 మాత్రమే చెల్లిస్తున్నారు. ఈ లెక్కన 80,400 రూపాయలు మాత్రమే రైతుకు దక్కుతోంది. ఇక ప్రకృతి సహకరించక పంట నష్టపోతే అది అదనమే.

ఇక ప్రభుత్వం కనీస మద్దతు ధర అంటూ ఆరాటేం చేస్తున్నా.. అది కూడా రైతుకు దక్కడం లేదు. అందువల్ల కార్పొరేట్ వ్యాపారులు ఎలా అయితే తమ ఉత్పత్తులకు తామే ధర నిర?యించి అమ్ముకుంటున్నారో, అలాగే రైతులకు కూడా ధర నిర?యించి విక్రయించుకునే వెసులుబాటు కల్పించాలి. రైతు వద్దకే వచ్చి పంట కొనుగోలు చేసే రోజులు రావాలి. బ్యాంకులు ఇచ్చే రుణాల పరిమితి పెంచాలి. ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ అంటూ ఆరాటేపు ప్రచారాలు కాకుండా, రైతులకు ఏది అవసరమో.. పంట అమ్ముకునేందుకు ఏ విధంగా చర్యలు తీసుకుంటే వారికి లాభసాటిగా ఉంటుందో చూడాలి. నష్టమొస్తే దాన్ని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలి. రైతుకు సాయం కాదు.. పెట్టుబడి ఖర్చులు పోగా అతడు తన కుటుంబాన్ని పోషించుకునేందుకు అయినా కాస్త మిగిలేలా చూడాలి. అప్పుడే పత్తి రైతు నిలదొక్కుకోగలడు

## ఏబీయం పాలెం లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేసిన టిడిపి నాయకులు.



నందికొట్కూరు డిసెంబర్ 31( పల్లె వెలుగు మున్సిపాలిటీ పరిధిలోని ఏబీయం పాలెం లో మంగళవారం ప్రభుత్వం ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్ధిదారులకు నగదు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందరరేగా ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు టిడిపి తెలుగు యువత పట్టణ నాయకులు ప్రేమ్ కుమార్, కాటే పోగు రాజ్ కుమార్, చిన్న వంశీ, ప్రేమ్ లాల్, గుండెపోగు ప్రకాష్, టీడీపీ నాయకులు ఆడివప్ప, ప్రమోద్ కుమార్, బంగారు సూరి, గుండెపోగు కిరణ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.
## మొల్ల రబ్బాని.
## మున్సిపల్ వైస్ చైర్మన్.

నందికొట్కూరు డిసెంబర్ 31( పల్లె వెలుగు 2025 నూతన సంవత్సరం నియోజకవర్గ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆకాంక్షిస్తూ మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, కౌన్సిలర్ జాకిర్ హుస్సేన్ పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు, ప్రజా సంక్షేమ పథకాలు అమలుపరుస్తూ ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. పింఛన్ల పెంపుదల, ఉచిత గ్యాస్ సిలిండర్ లాంటి హామీల నెరవేర్చిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని కొనియాడారు. నియోజవర్గములో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తూ, అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు రాజకీయ వర్గ విభేదాలు లేకుండా అందచేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మండ్రా శివానందరెడ్డి ల సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.



# ఆశలు.. ఆకాంక్షలు

కొత్త ఏడాది ఎన్నో ఆశలు.. మరెన్నో ఆకాంక్షలు. వీటి వెంటే సరికొత్త సవాళ్లు. ఉచితంగా బస్సు ఎక్కాలని మహిళలు. వందనం కోసం తల్లి ఎదురుచూపులు. ప్రాజెక్టు పనులన్నీ కొలిక్కిరావాలని, గతం కంటే మరింత సంతృప్తిగా పంట, దిగుబడి, ధర చేతికందాలని రైతులు. నామినేటెడ్ కుర్చీకోసం నేతలు. చదువులో రాణించాలని విద్యార్థులు. కొత్తకొత్త ప్రయోగాలతో కూటమి ప్రభుత్వం.. ఈ దిశగానే నూతన అధ్యాయం దిశగా అడుగులు. మహిళలకు పోలీసుల రక్షాకవచం. సైబర్ నేరాలకు కళ్లెం. జిల్లాలో అత్యున్నత పోలీస్ శిక్షణా కేంద్రాలు. పేకాట దగ్గర నుంచి కోడి పందేలు వరకు కట్టడి. శాంతి.. భద్రతకే అత్యధిక ప్రాధాన్యం. ఇలా ఒక్కొక్కటి ఒక్కొ ఆశ. రాబోయే 365 రోజులు వచ్చిపడే ఉపద్రవాల నుంచి ప్రజలను రక్షించడం, ఒత్తిడి తగ్గించడం, ఆర్థికంగా వెసులుబాటు కల్పించ డం, రాజకీయాల్లో సమున్నతంగా వ్యవహరించేలా నేతలకు దిశ, దశ నిర్దేశించడం ఈ ఏడాదే అన్ని పార్టీల ముందున్న లక్ష్యాలు.

ఆంగ్ల సంవత్సరానికి అంతటా జేజేలు. గత అనుభవాల క్రీనీడల నుంచి సరికొత్త వెలుగులు తెచ్చే కొత్త సంవత్సరానికి స్వాగతం. ఏడాది పొడుగునా సరికొత్త లక్ష్యాలను చేరుకోవాలని. అందరి ఆకాంక్ష ఇదే. ఇప్పటి నుంచే సరికొత్త పాఠాలు. విద్యార్థుల నుంచి ఉద్యోగులు, కార్మికులు, మహిళలు, రైతులు.. ఇలా అన్ని వర్గాలు రాణించేలా కూటమి ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు పొంచి ఉన్నాయి. గత ఏడాది ఒక్కొక్కటిగా సంస్కరణలు చేస్తూ, పాత వాసనలు వదిలిస్తూ, ఒక్కొ అడుగు ముందుకేస్తూ కొత్త ఏడాదిలోకి కూటమి ప్రభుత్వం అడుగు పెడుతోంది. ఇంతకుముందు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్%--%6 ఇప్పటికీ అందరి నోట నానుతోంది. మిగతా రాష్ట్రాలకు ధీటుగా పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచడం ఒక ఎత్తయితే.. దానిని ఠంచన్‌గా అందించడం మరో ఎత్తు. అనుకున్నది అనుకున్నట్టుగా ఒక్కొ పథకాన్ని లైన్‌లో పెట్టి ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు వేయడం మరొక ఎత్తు. సూపర్%--%6లో భాగమైన మహిళలు ఉచిత ఆర్టీసి ప్రయాణం వంటి వాటికి ఈ ఏడాదే అంకురా ర్పణ జరగబోతుందని ఆశ. వీటితోపాటు ఇతర హామీల అమలుకు మహిళలు, ఇతర వర్గాలు ఎదురుచూస్తు న్నాయి. కూటమి ప్రభుత్వ చర్యలతో మార్పును ఇప్పటికే స్వాగతిస్తూ వస్తున్న వారంతా పథకాల అమలులో వేచి చూసే ధోరణిలోనే ఓర్పు.

విద్యా సంస్కరణల్లో కూటమి ఇప్పటికే తొలి అడుగు వేసింది. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలులోకి వచ్చింది. దీనికితోడు పాత విధానాలను మార్చి చదువుల్లో నిలదొక్కుకునేలా అటు ఉపాధ్యాయ వర్గానికి, ఇటు విద్యార్థి లోకానికి సరికొత్త బాటలే స్తోంది. ఈ విద్యా సంవత్సరం నుంచే సంస్కరణల ప్రభావం ఉండేలా జాగ్రత్తపడుతోంది. విద్యార్థులకు ఇచ్చే స్కూల్ బ్యాగ్‌ల దగ్గర నుంచి అన్నింటా జాగ్రత్త పడుతుంది. కొత్త జూనియర్ కళాశాలలు, గురుకుల పాఠశాలలు, నవోదయ పాఠశాలకు ఈ ఏడాదే శ్రీకారం చుట్టాల్సి ఉంది.

# ఫించన్ల పంపిణి చరిత్రలో నిలిచిపోతుంది



## త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

## పేదల కళ్ళల్లో ఆనందం చూడలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం .

## అడదాకుల పల్లి గ్రామంలో పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి సవిత

**పెనుకొండ చీఫ్ బ్యూరో డిసెంబర్ 31 పల్లె వెలుగు** : రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం భాగంగా సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం అడదాకులపల్లి గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి పింఛన్ ను పంపిణీ చేసిన లిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఈ సందరరేగా మంత్రి సవిత ఫించన్ దారులతో మాట్లాడుతు చంద్రన్న ప్రభుత్వం ఎలా ఉంది, ఫింఛన్ ఎంత వస్థోంది, సమస్యలు ఏమైనా ఉన్నాయ అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా పెన్షన్ దారులు ప్రజలు పెన్షన్ సక్రమంగా వస్తుందని అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల మందికి దాదాపు 2,700 కోట్ల రూపాయలు సత్యసాయి జిల్లాలో 2,64,629 మందికి 114 కోట్ల రూపాయలు పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా 41,140 మందికి గాను 17కోట్ల 65 లక్షల రూపాయల అదేవిధంగా అడదాకుల పల్లి గ్రామంలో 280 మందికి 11,54,000 రూపాయలు పెన్షన్ అందుతోందని మంత్రి సవితమ్మ తెలిపారు.

భర్త చనిపోతే వెంటనే భార్యకు పెన్షన్ మంజూరు విధానంలో మార్పులు చేశారని ,మూడు నెలలుగా వివిధ కారణాలతో పెన్షన్ తీసుకోని

50 వేల మందికి సైతం ఇవాళ పెన్షన్ పంపిణీ రెండు, మూడు నెలల మొత్తం పెన్షన్ ఒకేసారి అందచేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.వైసిపి పాలనలో రాష్ట్రం 40 ఎళ్ళు వెనక్కి వెళ్ళిపోయిందని, ఇచ్చిన మాటలన్ని తప్పి జగన్ మాట, మడమ తిప్పేసారన్నారు, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే ఇచ్చిన మాట ప్రకారం ఫించన్ మొత్తాన్ని పెంచారని. గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకపక్క అభివృద్ధితో పాటు మరోపక్క సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని అధికారంలోకి వచ్చి 6 నెలల్లో నే మీ



గ్రామానికి 40 లక్షల రూపాయల నిధులతో కల్వర్టు ,సీసీ రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి సవిత తెలియచేసారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో బటన్ నొక్కడం తప్పితే ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంత కష్టమైన ఈ కూటమి ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని అన్నారు. కూటమి పాలనలో పింఛన్లు పెంపు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, అన్నా క్యా%శీ% టీన్లు ప్రారబించామని . మహిళలకు ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు సౌకర్యం కల్పించామని,. పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమించి కష్టపడతారని అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## బదిలీలు సర్వసాధారణం



**కొత్తపల్లి: డిసెంబర్ 31పల్లె వెలుగు** ప్రతి ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణం అని ఎస్ఐ ఎం. కేశవ సూచించారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్లో బదిలీపై వెలుతున్న కానిస్టేబుల్ హరినాధ్ను సన్మానించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగికి బదిలీ సర్వసాధారణమన్నారు. స్థానిక స్టేషన్లో హరినాథ్ మండలంలో 3 సంవత్సరాల 4 నెలలు ప్రజలకు సేవలందించారన్నారు. విధుల్లో నిబద్ధతతో పనిచేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. హరినాథ్ సాధారణ బదిలీలో భాగంగా కొత్తపల్లి నుంచి నంద్యాల వన్ టౌన్ పోలీసు స్టేషన్న బదిలి అయినట్లు చెప్పారు. ఆయనని తొటి సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బాబా పకృద్దీన్, హెడ్కానిస్టేబుల్లు రవీంద్ర, శేషారాం సింగ్, సిబ్బంది మల్లికార్జున, ప్రసాద్నాయక్, మల్లికార్జున గౌడ్, అశ్వక్,శోభన్, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో విద్యుత్ సరఫరా ఇస్తాం





**కొత్తపల్లి: డిసెంబర్ 31పల్లె వెలుగు** మండలంలోని జానాలగూడెం గ్రామంకు విద్యుత్ సరఫరా త్వరలోనే ఇస్తామని విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్ కుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని సంగమేశ్వరం, సిద్ధేశ్వరం, బలపాలతిప్ప, జానాల గూడెం గ్రామాలను సందర్శించారు. ముందుగా నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ లైన నన్ను పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. గ్రామాలలో ఏర్పాటు చేసిన విద్యుత్ మీటర్లను పరిశీలించారు. అదేవిధంగా ఇంకా విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసుకోని వారు త్వరగా ఏర్పాటు చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు సైతం వెలుగులు నింపేందుకు ప్రభుత్వ కృషిచేస్తుందన్నారు. అందులో భాగంగానే సంగమేశ్వరం నుంచి జనాల గూడెం వరకు 7 కిలోమీటర్ల మేర రూ.96 లక్షల వ్యయంతో ఈ నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇకపై ఈ గ్రామాలకు విద్యుత్ ఇబ్బందులు తీరనున్నాయని, త్వరలోనే ఈ గ్రామాలకు విద్యుత్ సరఫరా ఇస్తామని చెప్పారు. ఆయన వెంట విద్యుత్ శాఖ ఈఈ జయశంకర్, డీఈ రామసుబ్రమణ్యం, ఏఈ అబ్దుల్ అబీద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్య కు పరామర్శ.

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**కడప చీఫ్ బ్యూరో డిసెంబర్,31:- పల్లె వెలుగు** ఇటీవల ఎమ్మెల్సీ సి రామచంద్రయ్య కుమారుడు విషు? స్వరూప్ గుండెపోటుతో మృతి చెందిన సందరరేగా తన నివాసం నందు మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు.

ఈ సందరరేగా మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్సీ సి రామచంద్రయ్య కుమారుడు విషు? స్వరూప్ గుండెపోటుతో మృతి చెందిన సందరరేగా చిన్న వయసులోనే కుమారుడు మృతి చెందడం ఎంతో బాధాకరమైన విషయమని ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని ఓదారుస్తూ మనోధైర్యాన్ని కల్పించారు. భవిష్యత్తులో ఆ దేవుని ఆశీస్సులతో కుటుంబ సభ్యులు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే గిత్తజయ



**నందికొట్కూరు డిసెంబర్ 31 పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగానే నియోజకవర్గంలో టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం మండల పరిధిలో బిజినవేముల గ్రామములో సర్పంచ్ రవి కుమార్ యాదవ్, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ తో కలిసి ఎమ్మెల్యే గిత్త జయ సూర్య ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు పింఛన్ల నగదును ఇంటింటికి వెళ్లి అందజేశారు. దీంతో పలువురు లబ్ధిదారులు ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ జరగడంతో గ్రామంలో పలువురు పింఛన్ లబ్ధిదారులు ఎమ్మెల్యే గిత్త జయసూర్య కు ఘనంగా స్వాగతం పలికి పూలమాలవేసి ప్రభుత్వ తీరును సంతోషంతో అభినందించారు.

కార్యక్రమంలో టిడిపి నాయకులు కిరణ్ కుమార్ రెడ్డి,మద్దిలేటి, బాబులాల్, గ్రామ నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### దాసి సుధాకర్ రెడ్డి.

### మున్సిపల్ చైర్మన్.



**నందికొట్కూరు డిసెంబర్ 31పల్లె వెలుగు** )2025 లో ఇంటింటా ఆనందాలు, ప్రతి ఒక్కరికీ దైవానుగ్రహం సంపూర?ంగా లభించాలని కోరుకుంటూ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరమ్మ ఆశీస్సులతో మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మరియు ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఇజ్ తెమ పనులు సకాలంలో పూర్తి చేయాలి,



**ఆయా శాఖల అధికారులతో**
**సమీక్ష సమావేశం,**
**ఇజ్ తెమకు దాదాపు రెండు కోట్ల**
**కేటాయించిన చంద్రబాబు,**
**ఇజ్ తెమకు వచ్చే వారికి**
**ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి,**
**ఇజ్ తెమ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మంత్రి**
**జిల్లా కలెక్టర్లు,**

**ఆత్మకూరు డిసెంబర్ 31 పల్లె వెలుగు** ఆత్మకూరు పట్టణంలో ఎన్నడు లేని విధంగా ఇజ్ తెమ జరగడం శుభ పరిణామమని అన్ని శాఖల అధికారులుఇజ్ తెమ పనులు సకాలంలో పూర్తి చేయాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మంత్రి ఎన్ఎండి ఫారుక్ ,జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాలు అధికారులను ఆదేశించారు, మంగళవారం ఆత్మకూరులో జరుగుతున్న ఇజ్ తెమ పనులను ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి మంత్రి ఫారుక్ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాలతో కలిసి పరిశీలించి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు, ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ శాఖ మున్సిపల్ విద్యుత్ శానిటేషన్ ఇతర శాఖల అధికారులతో వారు చేపట్టిన పనులు వాటి స్థితి గతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు, జనవరి 4వ తేదీ లోగా అన్ని శాఖల చెందిన అధికారులు వారి వారి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు ఆదాయంలో అంతర్జాతీయ

ఇజ్ తెమజరగడం శుభ సూచకమని అన్నారు, ముస్లిం సోదరుల సంక్షేమ అభివృద్ధికి నిరంతరం కృషి చేసే చంద్రబాబు నాయుడు ఇస్తమాకు దాదాపు రెండు కోట్ల కేటాయించారని అన్నారు, ఆయా శాఖల అధికారులు ఇస్తే సమన్యమై పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు, ఈనెల 4వ తేదీ లోగా ప్రతి శాఖకు చెందిన అధికారులు వారి వారి పనులను పూర్తి చేసి తెమకార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు, ఆయా శాఖల అధికారులు తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసి మూడు రోజులు ఎలాంటి ఇబ్బందులు లేకుండాఇజ్ తెమ లొ చూడాలన్నారు, ఈ ఇస్తే మాకు వచ్చే ముస్లిం సోదరులకు అన్ని సౌకర్యాలు కల్పించి ప్రశాంతంగా కార్యక్రమం జరిగేలా అధికారులు చూడాలన్నారు, ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు చెందిన అధికారులు

ఇజ్ తెమనిర్వాహకులు టిడిపి నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు,



## పాయిల్ సాగుతో రైతుల అభివృద్ధి .

### -గోకులం షెడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి



**కొత్తపల్లి: డిసెంబర్ 31 పల్లె వెలుగు** పాత్అయిల్ సాగుతో రైతుల అభివృద్ధి సాధ్యం అవుతుందని ఎంపీడీఓ మేరి సూచించారు. మంగళవారం మండలంలోని ఎదురుపాడు గ్రామ శివారుల్లో సాగుచేసిన రైతులు సాగుచేసిన పాత్అయిల్ పంటను ఏపీఓ హరిక ృష?తో కలసి పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలోని గోకులం షెడ్ల నిర్మాణాలను తనిఖీచేశారు. ఈ సందరరేగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లోని రైతులు పాయిల్ సాగుకు ముందుకు రావాలన్నారు. పామ్మాయిల్ సాగుద్వారా రైతులు ఆర్థికంగా వృద్ధి చెందవచ్చునన్నారు. అదేవిధంగా గోకులం షెడ్లు త్వరలో రైతులుకు అందుబాటులోకి వచ్చేవిధంగా చర్యలు తీసుకొని నిర్మాణాలు వేగవంతం చేసి పూర్తిచేయాలని సూచించారు.



# ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియా పరిశుభ్రంగా ఉంచండి.







## నోటీసులు జారీ చేయించిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 31 పల్లె వెలుగు**

నగరంలోని ఆటోనగర్ కి పక్కన ఉన్న ఇండస్ట్రియల్ ఏరియాను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దుకాణదారులను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. మంగళవారం ఉదయం ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియా, జీవకోన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, రోడ్లపై గుంతలు పూడ్చే విధానాన్ని ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియా లో రోడ్లపై పక్కన ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలు, ట్యార్లు పడేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీఐఐసీ వారికి నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే వారి దుకాణాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు చెప్పారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ ఇండస్ట్రియల్ ఏరియా లో ఆపరిశుభ్రతపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తుండడంతో అధికారులతో కలసి పరిశీలించామని అన్నారు. ఎక్కడపడితే అక్కడ టైర్లు, వ్యర్థాలు వేయడంతో అపరిశుభ్రంగా ఉందన్నారు. ఈ ఏరియా నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నా ఏపీఐఐసీ కి చెందినదని అన్నారు. కాబట్టి తాము పారిశుద్ధ్య పనులు చేసేందుకు, వారు మనకు యూజర్ చార్జీలు చేస్తే పారిశుద్ధ్య పనులు చేయడం జరుగుతుందని అన్నారు. అయితే ఇక్కడ అపరిశు భ్రత వలన ఆటోనగర్ వాసులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల నుండి ఫిర్యాదులు కూడా ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. గతంలో ఒక సారి నోటీసులు ఇచ్చినా సరైన స్పందన లేకపోవడంతో తిరిగి నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించామని అన్నారు. అలాగే ఏపీఐఐసీ, దుకానదారులతో త్వరలోనే సమావేశం నిర్వహించి, పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టేందుకు చర్యలు చేపడతామని అన్నారు. జీవకొనలో రోడ్లపై గుంతలు ఎక్కువగా ఉండడంతో పరిశీలించాలని అన్నారు. నగరంలో 895 గుంతలను గుర్తించి, పూడిక పనులు చేస్తున్నామని అన్నారు. వర్షాల వలన కూడా ఏర్పడిన గుంతలు కూడా పూడ్చుతున్నామని అన్నారు. ప్రజలు చెత్తను కాలువల్లో వేయకుండా మీ వద్దకు వచ్చే మా సిబ్బందికి అందించి నగర శుభ్రతకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ అన్నా అనిత, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ. రమణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

# విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలి:సిపిఎం

**-రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పించాలి**

**-జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి ఏసురత్నం**




**కొత్తపల్లి: డిసెంబర్ 31 పల్లె వెలుగు** ప్రజలపై వేస్తున్న విద్యుత్ బారాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ కార్యకర్తలు ప్రజలను కదిలించి దశలవారీగా మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసురత్నం మండల కార్యదర్శి ఎన్ స్వాములు పిలుపునిచ్చారు మంగళవారం నాడు సింగరాజు పల్లి గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం సంజీవ రాయుడు అధ్యక్షతనలో జరిగింది ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ వేస్తున్న విద్యుత్ ద్వారాలను వ్యతిరేకించిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక 17వేల కోట్ల రూపాయల విద్యుత్ బారాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపనుంది ట్రూ ఆఫ్ చార్జీలు, సర్చార్జీలు, కస్టమర్ చార్జీలు అంటూ రకరకాల పేర్లతో వినియోగించిన విద్యుత్ బిల్లు కంటే రెట్టింపు బిల్లులను వసూలు చేస్తున్నారు గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగ మేఘాల పైన స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు ఈ విద్యుత్ ద్వారాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ప్రజలను కదిలించి మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు వరి రైతులకు పంటలు చేతికొచ్చిన గిట్టుబాటు లేక తీవ్రంగా నష్టపోతున్నారు గత సంవత్సరం 2500 ఉన్న వరి ధాన్యం బస్తా కనీసం 1500 రూపాయలు కూడా కొనడం లేదు మినుము సాగు చేసిన రైతులు తుఫాన్ల ప్రభావం వల్ల పూత రాలిపోయి తెగుళ్లు సోకి పంటన్ని పూర్తిగా దెబ్బతిన్నాయి ప్రభుత్వం వెంటనే నష్టపోయిన పంటలకు క్రాప్ ఇన్సూరెన్స్ వర్తింపజేసి రైతులను ఆదుకోవాలని వరి ధాన్యాన్ని ప్రభుత్వం బస్తా 2,500 కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి ఏసన్న కే దినేష్ ఎన్. దాసు ఎం జ్ఞాన సూర్యుడు జి దాసు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

**నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు**



**కర్నూలు పల్లె వెలుగు** ..ప్రతి సోమవారం నగరపాలకలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నామని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు తెలిపారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన పలు ఫిర్యాదులకు సంబంధించిన ప్రాంతాలను కమిషనర్, అధికారులతో కలిసి పరిశీలించారు. 1వ వార్డులో చిదంబరావు వీధి, నాగమయ్య కట్ట, రాఘవేంద్ర మట్టం తదితర ప్రాంతాల్లో మురుగు కాలువల సమస్యలను కమిషనర్ పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో నూతన మురుగు కాలువలు నిర్మాణం, ప్రధాన మురుగు కాలువల అనుసంధాన ప్రదేశం మార్పు, పూడికతీత పనులు చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆరోగ్యధికారి డా. కె.విశ్వేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ పి.షాషావలి, ఎంఈ సత్యనారాయణ, డిఈఈ శ్రీనివాస్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారుడు లోకేష్, ఏఈ స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, పల్లె వెలుగు** .....ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కానారేన్స్ హాల్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ కమిటీ లు సమర్థవంతంగా పని చేయాలన్నారు.. మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు చురుగ్గా పని చేయాలన్నారు..నూతనంగా గుర్తించిన ఇసుక రీచ్ లు హొళగుంద మండలం ముద్దటమాగి, నందవరం మండలంలోని నాగులదిన్నె, గంగవరం పర్యావరణ అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, నిబంధనల ప్రకారం తదుపరి ప్రక్రియను నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇసుక రీచ్ లలో సిసి కెమెరాలు పూర్తి స్థాయిలో ఎల్లప్పుడూ పనిచేసేలా చర్యలు తీసుకోవాలని గనుల శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో గనుల శాఖ అధికారి రవిచంద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, భూగర్భ శాఖ అధికారి శ్రీనివాస రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, టౌన్ డిఎస్పీ బాబు ప్రసాద్, డిటిసి శాంతకుమారి, తుంగభద్ర దిగువ కాలువ ఈఈ శైలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ ని కలిసిన హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్...



**కర్నూలు పల్లె వెలుగు** ......కర్నూలు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ కలెక్టర్ పి. సింధు సుబ్రమణ్యం సోమవారం మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ ని కలవడం జరిగింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందరరేగా తనను కలిసిన పి. సింధు సుబ్రమణ్యం ను అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ %డ% మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె.చిట్టి నరసమ్మ అభినందించారు. ఈ సందరరేగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆసుపత్రి అభివ ృద్ధికి అందరూ సమిష్టి గా పనిచేసి రోగులకు మరింత సత్వరంగా సేవలు అందేలా క ృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె . వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ హరి చరణ్, డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ రేణుకా దేవి, అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ బైరెడ్డి శబరిని కలిసిన కమిషనర్

**కర్నూలు పల్లె వెలుగు** నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరిని కర్నూలు నగరం ఆటోనగర్‌లోని ఆమె నివాసంలో మంగళవారం నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా ఎంపీకి కమిషనర్ పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కల్లూరు అర్బన్‌కు సంబంధించి పలు సమస్యలపై చర్చించారు



# కేంద్ర మంత్రి డా. జితేంద్ర సింగ్ జిల్లాలో పర్యటనను విజయవంతం చేయాలి..!




**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప, చీఫ్ బ్యూరో డిసెంబర్ 31 : పల్లె వెలుగు** మూడు రోజుల (1వ తేదీ నుండి 3వ తేదీ వరకు) పాటు.. జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న కేంద్ర మంత్రి డా. జితేంద్ర సింగ్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జనవరి 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు జిల్లాలో పర్యటించనున్న.. కేంద్ర శాస్త్ర సాంకేతిక, భౌగోళిక శాస్త్ర శాఖ మంత్రి డా. జితేంద్ర సింగ్ పర్యటనా కార్యక్రమాల నిర్వహణపై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనలో భాగంగా జిల్లాలో జరుగుతున్న అభివ ృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించేందుకు జిల్లాకు వస్తున్న కేంద్ర మంత్రి డా. జితేంద్ర సింగ్ పర్యటనా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలన్నారు.

కేంద్ర మంత్రి పర్యటనలో భాగంగా.. 1వ తేదీ రాత్రి జిల్లాకు చేరుకుని, 2వ తేదీ ఉదయం సికే దిన్నె, జమ్మలమడుగు మండలాల్లో క్షేత్రస్థాయిలో జరిగిన, జరుగుతున్న ప్రగతిని ఆయన పరిశీలిస్తారన్నారు. 3వ తేదీ ఉదయం పర్యటన ముగించుకుని తిరిగి వెళతారన్నారు. కేంద్ర మంత్రి పర్యటన కోసం... హెల్త్ అండ్ న్యూట్రిషన్, ఎడ్యుకేషన్, వ్యవసాయం – అనుబంధ రంగాలు, ఆర్థిక రాబడులు – స్కిల్ డెవెలప్ మెంట్, కనీస మౌలిక సదుపాయాల కల్పన.. మొదలైన రంగాల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతి నివేదికలను ఆయా శాఖల అధికారులు సిద్ధం చేసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జెడ్పి సీఈవో ఓబులమ్మ, కడప, జమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, కెఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా శాఖల అధికారులు.. నాగేశ్వర రావు, డా. నాగరాజు, మీనాక్షి, ఐసిడిఎస్ పీడి శ్రీలక్ష్మి, డీఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, సంక్షేమ అనుబంధ శాఖల అధికారులు, మార్కెటింగ్, బ్యాంకింగ్ తదితర అనుబంధ శాఖల అధికారులు హాజరయ్యారు.



# పంటల్లో సస్యరక్షణ చర్యలు తప్పనిసరి

**-మినుములో పల్లాకు తెగులు నివారణకు చర్యలు తీసుకోండి.**




**కొత్తపల్లి: డిసెంబర్ 31 పల్లె వెలుగు** రైతులు సాగుచేసుకొన్న పంటల్లో సస్యరక్షణ చర్యలు తప్పనిసరిగా తీసుకొవాలని, మినుములో పల్లాకు తెగులు నివారణకు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.మహేష్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని దుద్యాల, కొక్కెరంచ గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా రైతులకు మినుములో పల్లాకు తెగులు, యాజమాన్య పద్ధతులు, కందుల పంటలో సస్యరక్షణ పద్ధతులు రైతులకు వివరించారు. అనంతరం గ్రామాల శివారుల్లోని మొక్కజొన్న, కందిపంటలను సందర్శించి రైతులకు తీసుకోవాల్సి జాగ్రత్తలను వివరించారు. అదేవిధంగా పీఏసీఎస్ సొసైటీ బ్యాంకు నందు ఖాతా కలిగిన ప్రతి రైతు ఆయా గ్రామాలలోని రైతుసేవ కేంద్రాలను. సచివాలయాల నందు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. మినులులో పల్లాకు తెగులు సోకిన మొక్కలను గమనికంచి వెంటనే పీకి వేయాలని సూచించారు. అదేవిధంగా కందిపంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టీ కాయతో పురుగులను నివారించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో పట్టుపరిశ్రమ శాఖ అధికారి లింగమూర్తి, పశుసంవర్ధక శాఖ అధికారి సుబ్బలక్ష్మి, గ్రామసహాయకులు అశోక్, శేషు, రైతులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించండి





## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధనవంత్రి కానారేన్స్ హాల్ లో మినిస్టియల్ స్టాఫ్ తో సమీక్ష సమావేశం ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,

**కర్నూలు పల్లె వెలుగు** ...కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధనవంత్రి కానారేన్స్ హాల్ లో మినిస్ట్రియల్ స్టాఫ్ తో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

ఆసుపత్రి సిబ్బంది ప్రతి ఒక్కరు సమయపాలనలో ఉండాలని వారికి నిర?యించిన సమయంలో వారు అందుబాటులో ఉండాలన్నారు.

ఆసుపత్రి సిబ్బంది ప్రతి ఒక్కరూ %ఫీ=సా% అటెండెన్స్ తప్పకుండా వెయ్యాలన్నారు.నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ కలెక్టర్ మరియు హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్ .పి.సింధు సుబ్రహ్మణ్యం, ని మర్యాదపూర్వకంగా వారు కలిశారు అనంతరం ఆసుపత్రి మినిస్ట్రియల్ స్టాఫ్ తో పరిచయం చేయించారు.

ఆసుపత్రికి వచ్చే ప్రజలు మరియు ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే వాటిని త్వరగా పూర్తి చేయాలని ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు.

సదరం నుండి ఫిర్యాదులు వచ్చిన వాటిని త్వరగా పరిష్కారం అయ్యేటట్లు చూడాలన్నారు.

డిప్యూటీ కలెక్టర్ మరియు హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్ .పి.సింధు సుబ్రహ్మణ్యం,

ఆసుపత్రి పలు విభాగాలలో శానిటేషన్, సెక్యూరిటీ, పనితీరు మెరుగుపరచాలని కోవాలన్నారు.

ఆసుపత్రి మినిస్ట్రీయల్ స్టాఫ్ కు వారి సెక్షన్ కి సంబంధించిన ప్రతి ఫైలుపై అవగాహన ఉండాలన్నారు.

ఆసుపత్రి మినిస్ట్రియల్ స్టాఫ్ ప్రతి ఒక్కరి పనితీరు గురించి పరిశీలిస్తుంటాను అని అన్నారు.

ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు మరియు మినిస్ట్రియల్ స్టాప్ తో రివ్యూ అనంతరం త్వరలో హాస్పిటల్ కి సంబంధించిన యాక్షన్ ప్లాన్ రూపొందించి హాస్పిటల్ మరియు పేషంట్స్ సంబంధించిన మెరుగైన వైద్య సేవ అందించడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమానికి హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్, ఆసుపత్రి ఏడి .రమేష్ బాబు, ఏవో శ్రీనివాసులు, ఆఫీస్ అకౌంటెంట్స్, .లతీఫ్ బేగ్, మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.

# జిల్లాలోని 2,39,818 పించనుదార్లకు రూ.102.83 కోట్ల రూపాయల పంపిణీ



## జనవరి 1 వ తేది నూతన సంవత్సరం కావడంతో ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు** ......ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో అర్హులైన 2 లక్షల 39 వేల 818 మంది పెన్షన్ లబ్దిదారులకు రూ.102.83 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నగరంలోని జొహరాపురం రోడ్డు లక్ష్మీ గార్డెన్స్ లోని పూల సుబ్బయ్య నగర్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద లక్ష్మీ దేవి కి వికలాంగ పెన్షన్, రామలక్ష్మి కి వితంతువు పెన్షన్, నాగమణి కి ఒంటరి మహిళా పెన్షన్లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ అందజేశారు.

ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1 వ తేది నూతన సంవత్సరం కావడంతో ప్రభుత్వం ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేపట్టిందన్నారు..%చీ=% భరోసా పెన్షన్ పథకం ద్వారా పెన్షన్ల పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పెన్షన్ తీసుకుంటున్న కుటుంబ యాజమాని మరణిస్తే వెంటనే అతని భార్యకు వితంతువు పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు.. అందులో భాగంగా వికలాంగ పెన్షన్ తీసుకుంటున్న కురువ మన్యంకొండ అనే పెన్షన్ దారుడు నవంబర్ నెల 24వ తేదీన మృతి చెందగా 15 రోజులకే అతని భార్య కురువ రామలక్ష్మి కి 4 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఈ రోజు రామలక్ష్మి కి వితంతువు పెన్షన్ ను అందజేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు..అనంతరం కాలనీలో నీటి సమస్య ఏమైనా ఉందా? అని కలెక్టర్ కాలనీవాసులను ఆరా తీశారు... త్రాగునీరు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వస్తున్నాయని, నీరు చిన్నగా రావడం వల్ల, నీరు సరిపోవడం లేదని కాలనీవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు.. తాగునీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.. త్రాగునీటిని తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని కలెక్టర్ పంచాయతీ సెక్రటరీని ఆదేశించారు. అదే విధంగా త్రాగు నీటి ట్యాంకులను ఎప్పటికపుడు పరిశుభ్రం చేయాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. కాలనీలో కమ్యూనిటీ టాయిలెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డిఆర్డిఎ పిడి నాగ శివలీల తదితరులు పాల్గొన్నారు..



# రెండవ రోజు కొనసాగుతున్న కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు





## దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ

**కర్నూలు పల్లె వెలుగు** .....పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్ధులకు కర్నూలు %ూ్రూూ% 2 వ బెటాలియన్ లో రెండవ రోజు దేహదారుఢ్య పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి.

ఈ రోజు 600 మంది అభ్యర్ధులను పిలిచారు.ఇందులో 266 మంది అభ్యర్ధులు బయోమెట్రిక్ కు హజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, చాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు

పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్ధులకు కర్నూలు %ూ్రూూ% 2 వ బెటాలియన్ లో రెండవ రోజు దేహదారుఢ్య పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి.

ఈ రోజు 600 మంది అభ్యర్ధులను పిలిచారు.ఇందులో 266 మంది అభ్యర్ధులు బయోమెట్రిక్ కు హజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, చాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.

# వైద్య ఆరోగ్య సేవలలో ప్రజలలో సంతృప్తి స్థాయి పెరగాలి

## ఏ స్త్రీ జన్మనిస్తూ మరణించకూడదు-ఏ శిశువు మరణించడానికే జన్మించకూడదు

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్: శాంతి కళ



**కర్నూలు పల్లె వెలుగు** .......జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి తన ఛాంబర్ లో జిల్లా ప్రోగ్రాం అధికారులతో సమీక్ష సమావేశము నిర్వహించడం జరిగినది. ఈ సమీక్ష సమావేశములో పట్టణ మరియు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ద్వారా ప్రజలకు అందించే వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిపై సమీక్ష నిర్వహించడము జరిగినది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్: శాంతి కళ మాట్లాడుతూ ఏ స్త్రీ జన్మనిస్తూ మరణించకూడదు-ఏ శిశువు మరణించడానికే జన్మించకూడదు అని తెలిపారు మాతా శిశు సంక్షేమం విషయంలో పకడ్బందీ ప్రణాళిక అమలుచేస్తూ మాతా శిశు మరణాలను తగ్గించవచ్చునని సూచించినారు,వైద్య ఆరోగ్య సేవలలో ప్రజలలో సంత ృప్తి స్థాయి పెరగాలని కోరారు. దీనిపై ద్రుష్టి పెట్టుకొని వైద్య సేవలు మరియు ఇతర కార్యక్రమాల వివరాలు ఎప్పటికప్పుడు సిద్దంగా ఉంచుకోవాలని తెలిపారు .గరవేతిగా నమోదు చేసుకున్న తరువాత రక్త హీనత, మూత్ర పరీక్షలతో పాటు థైరాయిడ్ , హెచ్ ఐ వి , సిఫిలిస్ మరియు ఇతర సుఖ వ్యాధులు పరీక్షలు చేయాలని తెలిపారు.

ప్రభుత్వ పథకాలైన 108, 104 , , తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్, పట్టణ మరియు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో లభించు సేవలపై , టి.బి, ఎయిడ్స్, లెప్రసీ మరియు కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యు, మెదడువాపు, చికూన్ గున్యా, కలుషిత నీటిద్వారా అతిసారం, టైఫాయిడ్, కామెర్లు గాలి ద్వారా టి.బి మరియు అసంక్రిమిత వ్యాధులు రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, పక్షవాతం, గుండెపోటు వీటన్నిటిపై ప్రజలకు అవగాహన కలిగించాలని అలాగే ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో %ఱూూ% డాక్టర్ భాస్కర్ , %ఱ×ూ% డాక్టర్ నాగప్రసాద్ , %ఱూమీ ఱదీజూ% డాక్టర్ సంధ్య , %ూూ =దీూఖ% హేమలత , %ఱజ చీ=% వైద్య సేవ డాక్టర్ భాస్కర్ రెడ్డి , %ఱమీ% నూకరాజు , %ఱజుమీ% శ్రీనివాసులు , %ూూ% హేమసుందరం , %ఱూ% విజయరాజు , ఎపిడమాలజిస్ట్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

## -సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి,రమేష్ కుమార్



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 31 . పల్లె వెలుగు** :నంద్యాల మండలంలోని గ్రామాల్లో ప్రజలకు మౌలిక సమస్యలైనా రోడ్లు డ్రైనేజీ కాలువలు, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు పెన్షన్లు, దళితులకు స్మశాన లకు స్థలాలు, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి, రమేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నంద్యాల పట్టణంలోని సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో నంద్యాల సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు రామయ్య అధ్యక్షతన సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో చాలా సమస్యలు తిష్టవేశాయని చాలా గ్రామాల్లో రోడ్ల సమస్య సైడ్ కాలువ లేక మురుగునీరు నిలువ ఉండడం వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోయాయని వెంటనే గ్రామాల్లో సైడ్ నిర్మించాలని అలాగే గత ప్రభుత్వ హాయంలో ఇచ్చిన జగనన్న కాలనీలలో సమస్యలు తిష్ట వేశాయని వాటిని పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా వైపల్యం చెందారని వెంటనే రోడ్ల సౌకర్యం అలాగే కరెంటు మంచినీటి సౌకర్యం కల్పించాలని అలాగే నంద్యాల మండలం పాండురంగాపురం మజరా గ్రామమైన బాబూజీ నగర్ గ్రామంలో ఇంతవరకు స్మశానం లేకపోవడం చాలా అన్యాయమని దాదాపు 500 కుటుంబాలు అక్కడ నివసిస్తున్నారని అందరూ నిరుపేదలే కాబట్టే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకొని ఆ గ్రామంలో స్మశానానికి స్థలం కేటాయించాలని అలాగే చాలామందికి ఇళ్ల స్థలాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అలాగే వృద్ధాప్య వితంతు పెన్షన్లు ఇవ్వాలని రేషన్ కార్డులు ఇవ్వాలని అలాగే గ్రామీణ ప్రాంతాలలో ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ప్రజలను కలుపుకొని ఆందోళన చేపడుతామని ఆయన అన్నారు ఈ మండల కమిటీ సమావేశంలో సిపిఎం పార్టీ నంద్యాల రూరల్ కార్యదర్శి వి బాల వెంకట్ కమిటీ సభ్యులు రత్నమయ్య, కృష?, సునీత, జయన్న, శ్రీనివాస గౌడ్ నాగేంద్రలు పాల్గొన్నారు.

# తప్పులు ఉంటే సవరించుకోండి

**కొత్తపల్లి: డిసెంబర్ 31 పల్లె వెలుగు** కుల ధృవీకరణలో ఏమైన తప్పులు ఉంటే సవరించుకోవాలి ఎంపీడీఓ మేరి సూచించారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. మండలంలో గతంలో జరిగిన క్యాస్ట్ సర్వేలో కుల ధృవీకరణలో కులంపేరులో తప్పులు ఉంటే సరిచేసుకోవాలని చెప్పారు. అందుకు జనవరి నెల 11 వతేదిలోపు కులంపేరు సవరించుకొనేందుకు ప్రభుత్వం వెసలుబాటు నిచ్చిందన్నారు. గ్రామాలలో ఎవరైనా ఉంటే గ్రామ సచివాలయాలను సంప్రదించాలని తెలిపారు.

**93.52 శాతం పింఛన్ల పంపిణీ** మండలంలో జనవరినెల సామాజిక పింఛన్ల పంపిణీ మంగళవారం ప్రారంభం అయింది. ఈ సామాజిక పింఛన్ల పంపిణీ మండలంలో 93.52శాతం పూర్తి అయింది. మండలంలో 4167 మంది వివిధ రకాల పింఛన్ లబ్ధిదారులు ఉండగా సచివాలయ సిబ్బంది 3897 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారని ఇంకా 270 మాత్రమే ఉన్నారని దీంతో 93.52 శాతం పంపిణీ పూర్తి అయిందని ఎంపీడీఓ మేరి వెల్లడించారు.

# తబ్లీగ్ ఇస్తేమా కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2 కోట్ల రూపాయల నిధులను కేటాయించారు







**-2019లో అంతర్జాతీయ ఇస్తేమా కొరకు 10కోట్ల రూపాయలు కేటాయించింది చంద్రన్న ప్రభుత్వం**

**-ముస్లింల వక్ఫ్ ఆస్తులను పరిరక్షించేందుకు వక్ఫ్ బోర్డు బిల్లును జేపీసీ కు పంపి ముస్లింలకు అండగా నిలబడింది చంద్రబాబు నాయుడు**

**-ఇస్తేమా ఏర్పాట్ల పై సమీక్షా సమావేశంలో పాల్గొని జిల్లా ఉన్నతధికారులకు దిశానిర్దేశం చేసిన రాష్ట్ర మంత్రివర్యులు ఫరూక్**

**ఆత్మకూరు . డిసెంబర్ 31. పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణం నందు జనవరి 7,8,9 రోజున జరగబోయే భారీ తబ్లీగ్ ఇస్తేమా ఏర్పట్ల పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులుఫరూక్ పాల్గొన్నారు.ఇస్తేమా ఏర్పాట్ల పై ఈ సమీక్షా సమావేశంలో ఇస్తేమా ఏర్పాట్ల పై శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా సమక్షంలో వివిధ ప్రభుత్వ శాఖలైన మున్సిపల్, హెల్త్, శానిటేషన్, పోలీసు, ఎలక్ట్రిసిటీ, ఫైర్,రవాణా శాఖల జిల్లా ఉన్నతధికారులతో వివరాలు అడిగి తెలుసుకొని జనవరి 4 తేదీ లోపే పనులు పూర్తి అయ్యేలా వారికీ దిశనిర్దేశం చేయడం జరిగింది.ఈ ఇస్తేమాకు హాజరయ్యే లక్షలాది మంది ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇస్తేమా కమిటీ మరియు ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేసి ఇస్తేమాను విజయవంతం చెయ్యాలని వారికీ ఆదేశాలు జారిచేశారు.అనంతరం ఫరూక్ మాట్లాడుతూ ఎప్పుడు లేనివిధంగా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 2019లో అంతర్జాతీయ దీని తబ్లీగ్ ఇస్తేమా ఏర్పాట్ల కోసం దాదాపు 10కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు.గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం ఒక్కరూపాయి ముస్లింల సంక్షేమం కొరకు కేటాయించలేదు. మైనారిటీ సంక్షేమ శాఖ నిధులన్నీ మళ్ళించి మైనారిటీలను దగ్గచేసిందన్నారు.ఆ భగవంతుడు దయవల్ల తిరిగి చంద్రన్న ప్రభుత్వం రావడంతో జనవరి 7,8,9 జరగబోయే ఆత్మకూరు ఇస్తేమా ఏర్పాట్ల కొరకు దాదాపు 2 కోట్ల రూపాయలను ప్రభుత్వం తరుపున నిధులు కేటాయించి విడుదల చేసి పనులు ప్రారంభించామన్నారు.ముస్లింలతో పాటు క్రిస్టియన్ సోదరుల క్రిస్మస్ పండుగ సందర్భంగా హై టీ కార్యక్రమానికి 1 కోటి రూపాయలను కేటాయించి ప్రతి జిల్లా నందు వేడుకలను అధికారికంగా నిర్వహించి పాస్టర్లను, ప్రతిభ గల క్రిస్టియన్ సోదరులను ఘనంగా సన్మానించుకోవడం జరిగిందన్నారు.అలాగే గుంటూరు నందు చర్చి నిర్మాణం మరియు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో మస్జీద్ల నిర్మాణం కొరకు మా హయాంలో నిధులు కేటాయిస్తే గత ప్రభుత్వం ఐదేళ్లు గాలికివొదిలేయడంతో తిరిగి నేను మైనారిటీ మంత్రిగా బాధ్యతలు చేపట్టి పనుల రిఎస్టిమేట్ చేసి త్వరలో చర్చిల మరియు మస్జీద్ మరమ్మతుల నిర్మాణ పనులకు నిధులు కేటాయించి ప్రారంభిస్తామని తెలిపారు.ఇటీవల మస్జీద్ ఇమాములకు,మౌజన్లకు పాస్టర్లకు గౌరవవేతనం అందించేందుకు చర్యలు చేపట్టమని తెలిపారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా షాదీఖానాలు, ఖబరిస్తాన్ ల ప్రహరీగోడల నిర్మాణాల కొరకు చంద్రన్న ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

మైనారిటీల సంక్షేమం కొరకు నిత్యం పనిచేసే చంద్రబాబు నాయకత్వాన్ని మనమందరం సహకరించి రాష్ట్ర భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని అయన చేసే కృషికి మనం తోడుగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా , శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి , తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, నంద్యాల జిల్లా ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చండీగర్ విద్యుత్ డిస్కంలో ప్రైవేటీకరణను ఆపాలని జరిగే పోరాటానికి మద్దతు గా సిఐటియు నిరసన




**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 31 . పల్లె వెలుగు** హర్యానా రాష్ట్ర రాజధాని చండీగర్ విద్యుత్ డిస్కం ను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని జిల్లా విద్యుత్ ఎస్ ఈ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, జిల్లా కార్యదర్శి పి వెంకట లింగం,సిఐటియు నాయకులు జైలాన్,వెంకట్రావు,హుస్సేన్,వీరితోపాటు మరికొంతమంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రైవేటీకరణ పైనే వేగంగా అడుగులు వేస్తుందని, ఇప్పటికే చండీగర్ విద్యుత్ డిస్కం ను నిర్లక్ష్యం చేసి విద్యుత్ డిస్కం ల నష్టానికి గురిచేసి ఇప్పుడు నష్టాలు వస్తున్నాయని ప్రైవేటీకరణ చేస్తున్నామని చెప్పడం దుర్మార్గమని,ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా డిస్కం లో పనిచేసేటువంటి 500 మంది రెగ్యులర్ ఉద్యోగులు, 500 మందికి పైగా కాంట్రాక్టు ఉద్యోగులు ఆందోళన చేస్తున్న ఏమాత్రం పట్టించుకోకపోవడం దుర్మార్గమని, దేశవ్యాప్తంగా చండీగర్ విద్యుత్ కార్మికుల కు సిఐటియు అండగా నిలబడుతుందని, రాబోయే కాలంలో అన్ని రాష్ట్రాలలోని డిస్కం లను ప్రైవేటీకరణ చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం పావులు కలుపుతుందని, కనుక దేశవ్యాప్తంగా విద్యుత్ కార్మికులంతా ఐక్యమై ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని లేకుంటే ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందని, రాబోయే కాలంలో అన్ని రాష్ట్రాల డిస్కములను ప్రైవేటీకరణ చేయకుండా ఉండాలంటే చండీగర్ విద్యుత్ కార్మికులకు అండగా నిలబడాలని అన్నారు.

## రెవెన్యూ సదస్సుకు 8 వినతులు



**కొత్తపల్లి: డిసెంబర్ 31 పల్లె వెలుగు** మండలంలోని ఎదురుపాడు గ్రామం నందు మంగళవారం గ్రామ సర్పంచు షేక్ నాజియా ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి 8 వినతులు వచ్చాయని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ గ్రామాలలో భూ సమస్యలు రూపుమాపేందుకు రెవెన్యూ సదస్సులు ఎంతగానో తోడ్పాటునిస్తాయన్నారు. అందులో భాగంగా గ్రామంలో 1 సర్వే కోసం. 4 ఆన్లైన్ సమస్యలకోసం, 3 పొలాలను చుక్కల భూముల జాబితా నుంచి తొలగించాలని కోరుతూ రైతులు వినతులు చేసుకొన్నారన్నారు. వాటిని వెంటనే పరిష్కారం చేసేందకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మేరి, మండల సర్వేయర్ అనుషారాణి, వీఆర్వో అశోక్, రైతులు పాల్గొన్నారు.

## పెన్షన్ లబ్ధిదారులకు ఒక రోజు ముందే కొత్త ఏడాది సంబరం

### - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నందికొట్కూరు. డిసెంబర్ 31 . పల్లె వెలుగు :** అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు ఒక రోజు ముందే కొత్త సంవత్సరం సంబరం చేసుకున్నారని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.మంగళవారం నందికొట్కూరు పట్టణం, ముచ్చుమర్రి గ్రామాలలో అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త ఏడాదికి ఒక రోజు ముందే అర్హులకు పెన్షన్ అందించి వారి కుటుంబాల్లో ఆనందం నింపిన విజనరీ నేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దివ్యాంగులు, వితంతు, వృద్ధులు, ఒంటరి మహిలు, గీత, నేత,డప్పు కళాకారులు, ఫిషరీస్ తదితర అర్హులైన వారందరికీ టీడీపీ ప్రభుత్వం పెన్షన్ అందించి వారి ఇళ్లలో ఆనందాన్ని అందించిందని, చంద్రబాబు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వానికి పెన్షన్ దారులు అండగా నిలువాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## నూతన సంవత్సర వేడుకలకు జిల్లా కాంగ్రెస్ దూరం

**-అన్ని నియోజకవర్గాల్లో 3వ తేది వరకు మన్మోహన్ సింగ్ సంతాప సభ కార్యక్రమాలు నిర్వహించాలి.లి**

**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జంగిటి లక్ష్మినరసింహ యాదవ్**



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 31 . పల్లె వెలుగు** ):జనవరి 1న నూతన సంవత్సర వేడుకలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ దూరంగా ఉంటుందని ఎలాంటి వేడుకలు ఆరాటాలు జరుపుకోవడం లేదని అలాగే జనవరి 3వ తేదీ వరకులి భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప సభ కార్యక్రమాలులి అన్ని నియోజకవర్గాల్లో ఉన్న అసెంబ్లీ సమన్వయ కర్తలు మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీలో ఉన్న అన్ని విభాగాల వారు సంతాప సభ నిర్వహించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జంగిటి లక్ష్మినరసింహ యాదవ్ గారు ప్రకటనలో తెలియజేశారు. లక్ష్మినరసింహ యాదవ్ మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిలా రెడ్డి గారి ఆదేశాల మేరకు భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప దినాల కారణంగా జనవరి ఒకటో తేదీన వేడుకలు జరుపుకోవడం లేదనిలి ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ శ్రేణులు గుర్తించాలని తెలియజేశారు.

## ఎర్రగుడూరు ఇస్కాల సంపు దగ్గర ఉన్న బోర్లు క్లీన్ చేయండి-ఎమ్మార్పీఎస్



**పాములపాడు డిసెంబర్ 31 పల్లె వెలుగు**

ఎర్రగుడూరు ఇస్కాల మధ్యనున్న సంపు దగ్గర రెండు బోర్లు క్లీన్ చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ లింగాల స్వాములు మాదిగ అధికారులను డిమాండ్ చేశారు ఈ సందఠరేగా స్వాములు మాట్లాడుతూ ఎర్రగూడురు సంపు దగ్గర గతంలో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు ఇస్కాల గ్రామ ప్రజల త్రాగునీటి కోసం లక్షల రూపాయలు వెచ్చించి రెండు బోర్లు వేశారని ఆయన అన్నారు .దాదాపుగా పది సంవత్సరాల క్రితం బోర్లు వేస్తే గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఈ బోర్లను రిప్రాసింగ్ చేయకపోవడం వలన ఆ బోర్లలో ఉన్న నీరు పచ్చగా పాచి కోడికలు, క్రిమీ కీటకాలు ఆ బోర్లగుండా రావడం వలన త్రాగునీరు కలుషితమై న ఆ నీటిని ఇస్కాల గ్రామ ప్రజలు ఎస్సీ మాదిగలు ఎస్సీ మాలలు త్రాగడం వలన గ్రామంలోని బీసీ కాలనీ ఎస్సీ మాదిగ కాలనీ ప్రజలు ఇప్పటికే విష జ్వరాల బారిన పడ్డారని ఆయన అన్నారు ఎన్నోసార్లు గ్రామ ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కావడం లేదని వెంటనే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఇస్కాల గ్రామాన్ని సందర్శించి బోర్లను రీ ప్రాససింగ్ చేసి గ్రామ ప్రజలను అంటువ్యాధులు విష జ్వరాల నుండి కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు తొందరగా సమస్యను పరిష్కారం చేయకపోతే గ్రామ ప్రజలను ఏకం చేసి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఇస్కాల మాదిగ ప్రజలు పాల్గొన్నారు

## అర్హులకు పెన్షన్ పంపిణి చేసిన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి



**నందికొట్కూరు. డిసెంబర్ 31 . పల్లె వెలుగు** :నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం ముచ్చుమర్రి తదితరుల గ్రామాల్లో మంగళవారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అర్హులైన దివ్యాంగులు, వృద్ధులు, వితంతు తదితరులకు ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ప్రభుత్వం ఉందని, ప్రజలకు మంచిచేసే ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వం అన్నారు. కొత్త ఏడాది పెన్షన్ దారుల కుటుంబాల్లో సంతోషం చూడాలని సీఎం చంద్రబాబు ఒక రోజు ముందే అర్హులైన వారికీ ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ అందించారని, మంచి చేసే టీడీపీ ప్రభుత్వాన్ని దీవించాలని బైరెడ్డి పెన్షన్ దారులను కోరారు.

## తెలుగుగంగ బ్రిడ్జిపై పగిలిన పైప్ లైన్ కు మరమ్మత్తులు చేయండి-

### మాల మహానాడు

**పాములపాడు డిసెంబర్ 31 పల్లె వెలుగు** మండలంలోని, చెలిమిళ్ళ-పాములపాడు గ్రామాల మధ్య ఉన్న తెలుగు గంగ బ్రిడ్జిపై పగిలిన పైప్ లైన్ కు మరమ్మత్తులు చేపట్టాలని, ఈ బ్రిడ్జికి ఇరువైపులా రక్షణ గోడ కూడా నిర్మించాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సందఠరేగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే. అంకన్న మాట్లాడుతూ ఈ పాములపాడు-చెలిమిల్ల గ్రామాల మధ్యనున్న తెలుగు గంగ బ్రిడ్జిపై ఎన్ హెచ్ 340 సి నేషనల్ హైవేకు మట్టి, బిలుకుతోనే భారీ వాహనాలు, మరియు ఇతర వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయని, గత 20 రోజుల క్రితం ఈ వాహనాలలో ఏదో ఒకటి తగిలి ఈ వాటర్ పైప్ లైన్ పగిలిపోవడం జరిగిందని, దీనిని ఏ అధికారులు ఇంతవరకు పట్టించుకోలేదని అన్నారు.

ఈ పైప్ లైన్ లీక్ ద్వారా వచ్చిన నీళ్ల వలన బ్రిడ్జిపై ఇరువైపులా కాలువలై నీళ్లు పారి, వృధా అవుతున్నాయని, దీనిని వెంటనే అధికారులు అరికట్టకపోతే, బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఎందుకు ఎందుకంటే 2009 వరదలప్పుడు నీళ్ల వలననే ఈ బ్రిడ్జి కూలిపోవడం జరిగిందని, ఇప్పుడు కూడా ఈ పైప్ లైన్ లీకు నీళ్ల వలన, హైవే పనులకు వెళ్లే భారీ వాహనాల వలన ఈ బ్రిడ్జికి ప్రమాదం పొంచి ఉన్నదని హెచ్చరించారు. కనుక అధికారులు, ప్రభుత్వం వెంటనే ఈ పైప్ లైన్ కు మరమ్మతులు చేపట్టి, బ్రిడ్జికి ఇరువైపులా రక్షణ గోడ నిర్మించాలని కోరారు. ఈకార్యక్రమంలో చెలిమిళ్ళ, లింగాల,ఇస్కాల,నాగంపల్లి, మరియు కొత్తపల్లి మండలంలోని గ్రామాల ప్రజలు, వాహనదారులు పాల్గొనడం జరిగింది.



## ఎంటిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన నంద్యాల ఎంపి శబరి డోన్ మాజీ ఎంఎల్ఎ కోట్ల సుజాతమ్మ.



**బేతంచెర్ల డిసెంబర్ 31పల్లె వెలుగు** బేతంచెర్ల పట్టణంలో బుధవారం నాడు రాష్ట్ర వ్యాపిత ఎన్టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కారర్క్రమంలో భాగంగా నంద్యాల ఎంపి.శబరి, డోన్ మాజీ ఎంఎల్ఎ కోట్ల సుజాతమ్మ పెన్షన్ దారుల ఇంటింటికి వెళ్లి వృద్ధులకు, వికలాంగులకు వితంతువులకు ఆప్యాయంగా పలకరిస్తూ పెన్షన్ ను వారికి పంపిణీ చేయడం జరిగింది. వీరిని కలిసిన బేతంచెర్ల, డోన్, ప్యాపిలి మండల టిడిపి నాయకులకు కార్యకర్తలకు, మహిళలకు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

# నాపరాతి పరిశ్రమలు మూత పడకుండా కాపాడుకుంటాం

### మీ న్యాయమైన డిమాండ్ సీఎం ద ృష్టికి తీసుకెళ్లుతాం

### నాపరాతి పరిశ్రమ యాజమాన్యం దీక్షలు విరమింప జేచిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల బ్యూరో . డిసెంబర్ 31 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లాలో నాపరాతి పరిశ్రమలు మూతపడకుండా అన్ని చర్యలు తీసుకుంటామని, మీ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద ృష్టికి తీసుకొని పోతామని, 10 రోజులుగా బేతంచెర్ల మైనింగ్ కార్యాలయం ముందు చేస్తున్న దీక్షలు విరమించాలని నాపరాతి పరిశ్రమల యాజమాన్యంను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలు కోరగా మంగళవారం దీక్షలు విరమించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ నిర్వాహకం వల్లే నాపరాతి పరిశ్రమలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. జీవో నెంబర్ 42 మైనింగ్ యాక్ట్ కన్సిడరేషన్ ఫీజు వల్ల నంద్యాల జిల్లాలోని నాపరాతి పరిశ్రమలకు కష్టాలు వచ్చాయని, ఈ జీవో వల్ల కన్సిడరేషన్ ఫీజు మూడేళ్ళ తర్వాత మొత్తం చెల్లించే వరకు రాయల్టీలను ఆపడం వల్ల ముడిసరుకు లేక నాపరాతి పరిశ్రమలు మూతపడే అవకాశం ఉందన్నారు. గ్రైనెట్, టైల్స్ నుంచి నాపరాతికి గట్టి పోటీ



ఉందని, ఈ పరిస్థితిలో కన్సిడరేషన్ చార్జీలు వేయడం సరికాదని, జీవో నెంబర్ 42 ను రద్దు చేసి నాపరాతి పరిశ్రమలు ఆదుకోవాలని దీక్ష చేస్తున్న వారు ఎంపీ బైరెడ్డి శబరి ద ృష్టికి తెచ్చారు.

10 రోజులుగా దీక్షలు చేస్తున్నా వారికీ భరోసా ఇవ్వడానికే మేము మీ దీక్ష శిభిరం వద్దకు వచ్చామని, మా ప్రభుత్వం అధికారంలో ఉన్నా మీ న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం చూపేందుకు దైర్యం గా మీ ముందుకు వచ్చామని, ఎక్కడ అన్యాయం జరిగిన తాను వెళ్లుతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి చెప్పడంతో ఒక్కసారిగా దీక్ష శిబిరంలో హర్షద్వానాలు మొగాయి.

కొందరు ఆరోపిస్తున్నట్లు మా ముఖ్యమంత్రి చంద్రబాబు గాని, తాము గాని ఏ సీ గదుల్లో కూర్చోవడం లేదని రోడ్లపై తిరుగుతూ ప్రజల సమస్యలు పరిష్కారం చేసేందుకే కష్టపాడుతున్నామని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. పార్టీలు, కుల మతాలకు అతీతంగా సమస్య ఉన్న చోటికే వెళ్లి వాటిని పరిష్కారం చేసేందుకు క ృషి చేస్తున్నామని, మాపై నమ్మకం ఉంచి దీక్ష విరమించాలని ఎంపీ శబరి కోరడంతో నాపరాతి పరిశ్రమల యాజమాన్యం అంగీకారం చెప్పడంతో ఎంపీ శబరి నిమ్మరసం అందించి దీక్షలు విరమింపజేశారు.

# జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీపై డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయండి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 31 .పల్లె వెలుగు జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించి ప్రజల్లో విస్త ృత అవగాహన కల్పించేందుకు డిస్ప్లే బోర్డులను ముఖ్య కూడలి ప్రదేశాలు, ప్రధాన కార్యాలయాల్లో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి వైద్యాధికారులు, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జనన మరణ పత్రాల జారీపై ఇంటర్ డిపార్ట్మెంట్ కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. నంద్యాల ఆర్డీఓ విశ్వనాధ్ డీఎంహెఓ డా.వెంకటరమణ, డిసిహెచ్ఎస్ జఫరూళ్ళ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపర్డెంట్ జిలాని, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, స్టాటిస్టికల్ అధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన తర్వాత 21 రోజుల వ్యవధిలోపు డెలివరీ అయిన ఆసుపత్రిలోనే మెడికల్ ఆఫీసర్ నుండి పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాన్ని పొందవచ్చే అంశాన్ని ప్రజలందరికీ తెలిసేలా డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ముందుగా తల్లి పేరును రిజిస్టర్ లో నమోదు చేయించుకుని సంవత్సరంలోగా పుట్టిన సర్టిఫికెట్ ను సంబంధిత ఆసుపత్రి నుండి పొందే అవకాశాన్ని కూడా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్త ృత ప్రచారం చేయాలన్నారు. డివిజన్, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి జనన, మరణ రిజిస్ట్రేషన్, ధ్రువపత్రాల జారీపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. జనన, మరణ రికార్డులు సంబంధిత కార్యాలయాల్లో ఉండడంతో పాటు సచివాలయాల్లో కూడా అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైతే మరణిస్తారో ఆయా ప్రదేశం నుండే మరణ ధ్రువీకరణ పత్రాన్ని పొందాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మరణాల నమోదు రిజిస్టర్ కూడా స్మశానవాటికల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం చేయకుండా నిరీ?త వ్యవధిలోగా జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.









# శ్రీశైలం లో సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలం . డిసెంబర్ 31 .పల్లె వెలుగు శ్రీశైలం సాంస్క ృతిక కార్యక్రమాలు

దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో మంగళవారం శాస్త్రీయ న ృత్య కళాకారుల సంక్షేమ సమాఖ్య, కాకినాడ వారిచే సంప్రదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ న ృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఈ కార్యక్రమములో వినాయక కౌత్వం, మూషికవాహన, వినాయకశబ్దం, శివశబ్దం, శివపంచాక్షరి, లింగాష్టకం తదితర గీతాలకు, అష్టకాలకు శ్రీ హరి లోకేష్ శర్మ, క ృష?వేణి, ఆనేం ప్రసాద్, దుర్గారావు, పద్మిని, శ ృతి, శ్రీవైష?వి, రేణుకాలక్ష్మి, అమ ృత, ఐశ్వర్య తదితరులు న ృత్యప్రదర్శన చేయనున్నారు.

శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి.

# పెన్షన్ లబ్ధిదారులకు ఒక రోజు ముందే కొత్త ఏడాది సంబరం...




వెలుగోడు డిసెంబర్ 31పల్లె వెలుగు వెలుగోడు: జనవరి 1 తేదీ నూతన సంవత్సరం కావడంతో ప్రభుత్వం ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మేరకు 115 బూతు నందు పింఛన్ పంపిణీ చేయడం జరిగింది బూత్ కన్వీనర్ కేశవ గౌడ్ వీఆర్వో చక్రి తదితరులు పాల్గొన్నారు.

## ఒకరోజు ముందే నూతన సంవత్సర వేడుకలు..

### ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 31 పల్లె వెలుగు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ను ఒక రోజు ముందే లబ్దిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణీ చేశారు. 31వ డివిజన్ లోని బొమ్మగుంటలోని ఎన్ సిబి కాలనీలో మంగళవారం ఉదయం ఫించన్లను పంపిణీ చేశారు. మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ ఎన్.మౌర్య నేత ృత్వంలో పింఛన్ల పంపిణీ జరిగింది. తిరుపతిలో 18,907 మంది పెన్షనర్లకు 8కోట్ల 25లక్షలు నగదు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన రోజును నుంచి ప్రతి నెలా ఒకటవ తేదీనే పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఎన్డీఎ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తోందని ఆయన చెప్పారు. అభివ ృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. నూతన సంవత్సర కానుకుగా ఉగాది నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రభుత్వం అములుకు నిర?యించినట్లు ఆయన చెప్పారు. సూపర్ సిక్స్ లోని అన్ని పథకాలను ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని ఆయన చెప్పారు. వైసిపి నాయకులు ప్రభుత్వంపై బురద చల్లాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిన కుంభకోణాలు ఒక్కోక్కటిగా వెలుగు చూస్తున్నాయని ఆయన చెప్పారు. రాష్ట్ర అభివ ృద్దే లక్ష్యంగా పని చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై నిందులు వేయడం వైసిపి నాయకులు మానుకోవాలని సూచించారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నూతన సంవత్సరం ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఒక రోజు ముందే పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్పోరేటర్లు సికే రేవతి, కల్పనా యాదవ్, వరికుంట్ల నారాయణ, నగరపాలక సంస్థ రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, సూపరింటెండెంట్ మధు బాబు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.



## నాపరాతి పరిశ్రమ యాజమాన్యం దీక్షలు విరమణ.



బేతంచెర్ల డిసెంబర్ 31పల్లె వెలుగు నంద్యాల జిల్లాలో విస్తారంగా ఉన్న నాపరాతి పరిశ్రమలు మూతపడకుండా అన్ని చర్యలు తీసుకుంటామని,సుమారు 10 రోజులు దీక్షలుచేస్తున్న నాపరాతిపరిశ్రమల యజమానుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద ృష్టికి తీసుకెళ్ళి,పరిష్కారం చేయించుటకు మావంతు క ృషిచేయడం జరుగుతుందనినంద్యాల ఎం పి శబరి తెలిపారు. బేతంచెర్ల మైనింగ్ కార్యాలయం ముందు చేస్తున్న దీక్షలు విరమించాలని ఎం పి శబరితోపాటు డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలు మంగళవారం దీక్షలు విరమింపజేయాలని కోరారు.ఈ సందర్భంగా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ నిర్వాహకం వల్లే, నాపరాతి పరిశ్రమలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. జీవో నెంబర్ 42 మైనింగ్ యాక్ట్ కన్సిడరేషన్ ఫీజు వల్ల, నంద్యాల జిల్లాలోని నాపరాతి పరిశ్రమలకు కష్టాలు వచ్చాయని, ఈ జీవో వల్ల కన్సిడరేషన్ ఫీజు మూడేళ్ళ తర్వాత మొత్తం చెల్లించే వరకు రాయల్టీలను ఆపడం వల్ల, ముడిసరుకు లేక నాపరాతి పరిశ్రమలు మూతపడే అవకాశం ఉందన్నారు. గ్రానెట్, టైల్స్ నుంచి నాపరాతికి గట్టి పోటీ ఉందని, ఈ పరిస్థితిలో కన్సిడరేషన్ చార్జీలు వేయడం సరికాదని, జీవో నెంబర్ 42 ను రద్దు చేసి నాపరాతి పరిశ్రమలు ఆదుకోవాలని దీక్ష చేస్తున్న వారు ఎంపీ బైరెడ్డి శబరి ద ృష్టికి తెచ్చారు. 10 రోజులుగా దీక్షలు చేస్తున్న వారికీ భరోసా ఇవ్వడానికే మేము మీ దీక్ష శిభిరం వద్దకు వచ్చామని, మా ప్రభుత్వం అధికారంలో ఉన్నదని,మీ న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం చూపేందుకు దైర్యం గా మీ ముందుకు వచ్చామని, ఎక్కడ అన్యాయం జరిగిన తాను వెల్తానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి చెప్పడంతో ఒక్కసారిగా దీక్ష శిబిరంలో హర్షద్వానాలుమారు మొగాయి. ఎం పి మాట్లాడుతూ కొందరు ఆరోపిస్తున్నట్లు, మా ముఖ్యమంత్రి చంద్రబాబు గాని, తాము గాని,ఏసీ గదుల్లో కూర్చోవడం లేదని,రోడ్లపై తిరుగుతూ ప్రజల సమస్యల పరిష్కారం చేసేందుకే కష్టపడుతున్నామని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. పార్టీలకు,కుల మతాలకు అతీతంగా సమస్య ఉన్న చోటికే వెళ్లి, ఆ సమస్య పరిష్కారం చేసేందుకు క ృషి చేస్తున్నామని అన్నారు.మాపై నమ్మకం ఉంచి దీక్ష విరమించాలని ఎంపీ శబరి, డోన్ మాజీ ఎంఎల్ఎ సుజాతమ్మ కోరారు.అందులకు నాపరాతి పరిశ్రమల యాజమాన్యం అంగీకారం చెప్పడంతో, ఎంపీ శబరి దీక్షలో కూర్చున్న పరిశ్రమల యాజమానులకు నిమ్మరసం అందించి దీక్షలు విరమింపజేశారు.

## గ్రామస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం రైతులకు వరం



జూపాడుబంగ్లా డిసెంబర్ 31(31పల్లె వెలుగు రాష్ట్రంలో గతంలో అధికారం ఉన్న ప్రభుత్వం చేపట్టిన తప్పిదాలను సరి చేసేందుకే రెవెన్యూ సదస్సులు గ్రామాలలో నిర్వహిస్తున్నారని తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు. మండలంలోని తంగడంచ గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో గ్రామ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రాష్ట్రంలో పరిపాలన కొనసాగించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భూ రీ సర్వే పేరుతో రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ రైతులకు సర్వేనెంబర్లు భూ విస్తీర?ంలో తేడాలు వచ్చిన రైతులు సదస్సులో దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.భూ సమస్యకు సంబంధించిన అర్జీలు5 రైతుల నుండి స్వీకరించడం జరిగింది. 8వ రెవిన్యూ సదస్సులో మొత్తం 64 అర్జీలు వివిధ రకాల భూ సమస్యలకు సంబంధించినవి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారులు జి. నాగన్న, సర్వేర్ డి అతిఫ్, వీఆర్వోలు రియజుర్ రహీం , ఈశ్వరయ్య, మరియు చంద్రశేఖర్ నాయకుడు నాయుడు ,గ్రామ సర్వేలు కుమార్, శివ,సుమతి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణస్వామి, డిజిటల్ అసిస్టెంట్ మంజుల, టిడిపి నాయకులు పిక్కిరి శ్రీనివాసులు, శ్రీనివాసు రెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959